ఆదివారం

ప్రజాశక్తి

డిసెంబర్ 8, 2002

వచ్చేశాయ్... నేషనల్ గేమ్స్

సాయి మానస్
1సం॥, 8.12.2001
రమణీ-రఘు
కర్నూలు

హ్యాపీ బర్త్‌డే

(8-12-2002 నుండి 14-12-2002 వరకు)

జె.వి.పి.సాయితేజ
8.12
శారదా ప్రసాదరావు
యెర్రగొండపాలేం- ప్రకాశం

జి.సాయి
1సం॥, 8.12.2001
వైష్ణవి
కాచిగూడ- హైదరాబాద్

జి.తరుణ్ కుమార్
6సం॥, 8.12.1996
స్వాతి-వెంకటయ్య
నర్కూడ- రంగారెడ్డి

కె. ఇందుసాయి
2సం॥, 9.12.2000
ఉమాపతి- సుబ్రహ్మణ్యం
నాయుడుపేట- నెల్లూరు

పోట్ల సాయి
8సం॥, 10.12.1994
లలిత- శ్రీహరి
దామేగుంట- నెల్లూరు

తేజ్‌మాదవ్
5సం॥, 10.12.1997
బిజిమెల్- కృష్ణ

మణి ప్రదీప్
1సం॥, 12.12.2001
విజయవాడ

చొప్పల రేన
1సం॥, 12.12.2001
సునీత- గోపి
అంతర్వేది- తూ॥గో

లిఖిత్ కుమార్
1సం॥, 12.12.2001
విజయలక్ష్మి- కృష్ణ
దెబ్బలగూడా- రంగారెడ్డి

కె.అనూప్‌కుమార్
4సం॥, 12.12.1998
పరిమళ-విజయ్‌కుమార్
కర్నూలు

గౌరి ఆముక్త
డిసెంబర్-13
అరుణకుమారి-తిరుపతయ్య
పొదలకూరు- నెల్లూరు

డి.లక్ష్మణ్‌గౌడ్
2సం॥, 14.12.2000
సరోజ- సత్తయ్యగౌడ్
పరడ- నల్లగొండ

ముఖ్యంగా ఎదిగే పిల్లల్లో సరైన సమయంలో చేస్తే మెదడు సరిగ్గా ఎదగడానికి దోహదపడుతుంది. కాలిన కారణంగా చర్మం ఎక్కువ భాగం కోల్పోవటం జరిగినపుడు మిగిలిన కొద్ది చర్మాన్నే స్కిన్ కల్చర్ పద్ధతుల ద్వారా ఎక్స్‌పాండ్ చేసే ప్రయత్నాలు ప్రయోగాత్మక స్థాయిలో ఉన్నాయి. ఆ ప్రయోగాలు విజయవంతమై అందుబాటులోకి వస్తే బర్న్ ట్రీట్‌మెంట్‌లో వైద్యశాస్త్రం గొప్ప విజయం సాధించినట్లే అవుతుందని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

❂ స్థూలకాయులకు (ఒబెసిటీ) ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చికిత్స చేయడం ఎంతవరకు సాధ్యమవుతుంది ?

శరీరంలో ఏదైనా ఒక భాగంలో ఎక్కువగా పేరుకు పోయిన కొవ్వును (లోకలైజ్డ్ ఫ్యాట్ డిపాజిట్స్) లైపోసక్షన్ అనే ప్రక్రియ ద్వారా తొలగించవచ్చు. ఈ ప్రక్రియలో సన్నపాటి మెటల్ ట్యూబ్‌లను ఉపయోగించి సక్షన్ (నెగెటివ్ ప్రెజర్) ద్వారా తొలగించడం జరుగుతుంది. తొలగించవలసిన కొవ్వు పరిమాణాన్ని బట్టి ఒకటిగానీ, ఎక్కువసార్లు గానీ ఈ ప్రక్రియను ఉపయోగించాల్సి ఉంటుంది.

❂ బోదకాలు (ఎలిఫెంటియాసిస్) చికిత్సలో ప్లాస్టిక్ సర్జరీ ఎంతవరకు విజయవంతమవుతోంది ?

నేడు బోదకాలుకు చాలా రకాల శస్త్ర చికిత్సలు ఉన్నాయి. కానీ ఏ ఒక్క శస్త్ర చికిత్స బోదకాలిని పూర్తిగా నయం చేయగలదని చెప్పడానికి వీలులేదు. ప్రస్తుతం వీటిద్వారా కొంతవరకు మాత్రమే విజయం సాధించడం జరుగుతుంది. ఎలిఫెంటియాసిస్‌కు గురైన శరీర భాగంలో పేరుకు పోయిన శేషరసాన్ని తొలగించడానికి లింఫ్‌నోడల్ లేదా లింఫోవీనస్ ఎనాస్థమోసిస్ వంటి డ్రైనేజ్ ప్రక్రియలను ఉపయోగించడం జరుగుతుంది. అయితే నేటికీ ఫలితాలు సంతృప్తికరంగా లేవనే చెప్పాలి. బోదకాలు వాపు చాలా ఎక్కువై చర్మం మందమై గడ్డలు కట్టే దశ (ఎలిఫెంటియాసిస్ – ఏనుగుకాలు వంటి)లో అయితే అటువంటి వ్యాధిగ్రస్థమైన ఎక్సెస్ టిష్యూను చర్మాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించి శరీరంలో వేరొక భాగం నుండి తీసిన చర్మాన్ని అతికించవచ్చును. అంటే గ్రాఫ్టింగ్ చేయవచ్చు. ఫలితం బాగానే ఉంటుంది. అయితే ఈ శస్త్రచికిత్స తర్వాత జీవితాంతం జాగ్రత్తలు పాటిస్తేనే దీని ఫలితం ప్రయోజనకరమవుతుంది. లేకపోతే తిరిగి అతికిన చర్మం మందమై మళ్ళీ బోదకాలు వచ్చే అవకాశం లేకపోలేదు. అందుచేతనే బోదకాలు శస్త్ర చికిత్స క్రమతో కూడుకున్నది. రోగికి వ్యాధిపై, చికిత్సా విధానంపై అవగాహన కూడా అవసరం. దానిపైనే శస్త్ర చికిత్స ఫలితాల ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయి.

❂ ప్లాస్టిక్ సర్జరీలో కాస్మోటిక్ సర్జరీ గురించి ...చేస్తారా ?

కాస్మోటిక్ సర్జరీ అనేది ప్లాస్టిక్ సర్జరీలో ఒక భాగం మాత్రమే. శస్త్రచికిత్స ద్వారా మనిషి రూపు రేఖలలో మార్పు తీసుకురావచ్చు. అందంగా కనబడేటట్లు ... విధానాన్నే కాస్మోటిక్ సర్జరీ అంటారు. ముక్కు ...రాన్ని మార్పు చేయడం ద్వారాముక్కును ...సిన విధంగా తీర్చిదిద్దటం, కొందరిలో కింద ...ని అసమానతలను సరిదిద్దడం ద్వారా ...లు ఆకారానికి తీసుకురావడం కాస్మోటిక్

చికిత్సకు ముందు తరువాత

సర్జరీ ద్వారా సాధ్యపడుతుంది. వక్షోజాలు చిన్నవిగా ఉన్నప్పుడు పెద్దవిగా చేయడం (అగ్‌మెంటేషన్ మామో ప్లాస్టీ) పెద్దవిగా ఉన్నప్పుడు సైజు తగ్గించడం (బ్రెస్ట్ రిడక్షన్) క్రిందకు జారినపుడు ఎలివేట్ చేసి ఫిక్స్ చేయడం (మాస్టోపెక్సీ) వంటివి కూడా కాస్మోటిక్ సర్జరీ కిందకే వస్తాయి. వయసు ఎక్కువయ్యే కొద్దీ చర్మం ఎలాస్టిసిటీ తగ్గి, సాగి, వదులై ముడతలు పడడం సహజంగానే జరుగుతుంది. సాగి, వదులైన చర్మాన్ని కొంత తగ్గించి కొంత రీ ఎడ్జెస్ట్ చేయడం ద్వారా, ముఖ కవళికల్లో వయస్సు తక్కువగా కనబడేటట్లు చేయవచ్చు. దీనినే ఫేస్ లిఫ్ట్ అంటారు. కాస్మోటిక్ సర్జరీలో తెలుసుకోవలసిన విషయం ఒకటుంది. అదేమిటంటే ఈ సర్జరీలో కూడా చాలా సందర్భాలలో కత్తితో కోయడం (ఇన్‌సిజన్స్) కుట్లు వేయడం (సుచరింగ్) జరుగుతుంది. ఫలితంగా ఆపరేషన్ స్కార్స్ కూడా ఏర్పడతాయి. అయితే ఈ స్కార్స్ కనిపించనంత అతి చిన్నవిగా ఉండేట్లు చేయడానికి ఫైన్ నాన్ రియాక్టివ్ సూచర్ మెటీరియల్స్ వాడడం జరుగుతుంది. ఆయా వ్యక్తుల్ల అనుకూలతను బట్టి ఈ శస్త్రచికిత్స మచ్చలు పైకి కనబడకుండా దుస్తుల చాటున, తల వెంట్రుకల క్రింద, ముక్కు లోపల, చెవి వెనుక, నుదిటి మెడ చర్మ ముడతల్లో ఉండేటట్లు శస్త్ర చికిత్సా నిపుణులు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది.

❂ ఒళ్ళు కాలిన రోగులలో ప్లాస్టిక్ సర్జరీ ఏ విధంగా ఉపయోగపడుతుంది ?

ఒళ్ళు కాలిన వారికి ప్లాస్టిక్ సర్జరీలో చోటు చేసుకుంటున్న ఆధునిక శస్త్ర చికిత్స పద్ధతులు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ముఖ్యంగా రెండు దశలలో ప్లాస్టిక్ సర్జన్‌లు ఒళ్ళు కాలిన వ్యక్తులకు శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుంది.

మొదటి దశలో చర్మం లోతుగా కాలిన సందర్భాలలో శరీరంలో కాలని భాగం నుంచి చర్మాన్ని తీసి అతికించడం ద్వారా గాయాన్ని త్వరితగతిన మానేలా చేయవచ్చును. దీనివలన రోగికి నొప్పి, ఇన్ఫెక్షన్ తగ్గి త్వరగా కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

రెండో దశలో అంటే ప్లాస్టిక్ సర్జరీ చికిత్స లేకుండానే కాలిన గాయాలు మాని రోగి మృత్యువు నుండి బయటపడి కోలుకుంటున్నప్పుడు, గాయాలు మానేటప్పుడు ఏర్పడే స్కార్స్ కారణంగా కాళ్ళు, చేతులు, వేళ్ళు, కనురెప్పల వంటి భాగాలు వంగిపోవడం, ఉబ్బిపోవడం జరుగుతుంది. దీనినే స్టేజ్ ఆఫ్ డిఫార్మిటీస్ అంటారు. ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ఈ డిఫార్మిటీస్‌ను సరి చేసి శరీరాకృతిని తిరిగి కల్పించటం. ఈ అవయవం మామూలుగా పని చేసేట్లు చేయడానికి వీలవుతుంది.

❂ క్లెఫ్ట్ లిప్, క్లెఫ్ట్ పాలెట్‌లకు కారణాలు ఏమిటి? ప్లాస్టిక్ సర్జరీ ద్వారా వీటిని ఏ విధంగా సరి చేస్తారు ?

పెదవి, అంగిలి చీలటం వంటి అసాధారణతలు తరచుగా కనిపిస్తుంటాయి. ఒకరిలో పెదవి మాత్రమే గానీ, అంగిలి మాత్రమే గానీ, రెండూ గానీ చీలి ఉండవచ్చు. ఇవి తల్లిగర్భంలో పిండం అభివృద్ధి చెందే తరుణంలో కలిగే లోపం వలన సంభవిస్తాయి. పుట్టుకతోనే కనిపిస్తాయి. కనుక వీటిని కన్జెనిటల్ డిఫెక్ట్స్‌గా పేర్కొంటారు.

తల్లి గర్భిణిగా ఉన్నప్పుడు మొదటి నెలల్లో వైరల్ ఇన్ఫెక్షన్లకు గురికావడం వలనగానీ, కొన్ని రకాల మందులు వాడడం వలన గానీ, పోషకాహార లోపం వలన గానీ ఇటువంటివి వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేనరికం వంటి దగ్గర సంబంధాల వలన కూడా రావచ్చు. అయితే అందరి విషయంలోనూ కారణాన్ని కనుక్కోవడం సాధ్యపడక పోవచ్చు. ఏ కారణం లేకుండా ఇటువంటివి రావచ్చు. ఈ విషయంలో ప్రజల్లో ఇప్పటికీ కొన్ని అపోహలు ఉన్నాయి. గ్రహణం సమయంలో తల్లి బయటకు రావడం వలన గర్భస్థ శిశువుకు ఇలా జరుగుతుందన్న వాదనకు శాస్త్రీయపరంగా ఇంతవరకూ కచ్చితమైన ఆధారం ఏమీ లేదు. ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి వాస్తవాల పట్ల అవగాహన పెంచుకోవాలి. ఇటువంటి లోపాలకు నేడు ప్లాస్టిక్ సర్జరీలో చక్కని చికిత్సా పద్ధతులు ఉన్నాయి.

క్లెఫ్ట్ లిప్‌కు ఆపరేషన్ చేయాలంటే బిడ్డకు కనీసం 10-12 వారాల వయసు, 10 పౌన్ల బరువు వుండాలి. క్లెఫ్ట్ పాలెట్‌కు ఆపరేషన్‌ని 12-13 నెలల వయసులో చేయాల్సి ఉంటుంది. ఇంకా ఆలస్యం చేస్తే మాట సరిగా రాకపోవచ్చు.

❂ స్కిన్ గ్రాఫింగ్ గురించి వివరంగా తెలుపుతారా ?

కాలడం, దెబ్బలు తగలడం, కేన్సర్ గడ్డలను ఆపరేషన్ ద్వారా తొలగించడం మొదలైన వాటి ద్వారా శరీరాన్ని కప్పి ఉండే చర్మం కోల్పోవడం గానీ, తొలగించడం గానీ జరిగినపుడు శరీరంలోని వేరే భాగం నుండి తీసిన చర్మాన్ని అక్కడ అతికించడాన్నే స్కిన్ గ్రాఫ్టింగ్ అంటారు. ఇక్కడ చాలా మందిలో కలిగే సందేహం ఏమిటంటే వేరే వ్యక్తి నుండి చర్మాన్ని తీసి అతికించవచ్చునా అని! వేరే వ్యక్తి నుండి తీసిన చర్మం అతకదు. అతికినా కొద్ది రోజులకన్నా నిలవదు.

❂ ప్లాస్టిక్ సర్జరీ ఖరీదైనదా?

ప్లాస్టిక్ సర్జరీ ఎంతో ఖరీదైనదనే భావం చాలా మంది ప్రజల్లో వుంది. కాని ఇది నిజం కాదు. ఇతర సర్జరీలతో పోల్చితే ఖర్చు చాలా సందర్భాలలో సమానంగానే ఉంటుంది. కాస్మోటిక్ పరంగా కాక, మామూలు అవసర శస్త్రచికిత్సా పరంగా చేసినప్పుడు ప్లాస్టిక్ సర్జరీ ఖరీదైనది కాదు.

❂ ప్లాస్టిక్ సర్జరీ ఉచితంగా చేసే సదుపాయాలు ఎక్కడ ఉన్నాయి ?

వైద్య కళాశాలకు అనుబంధంగా వున్న అన్ని బోధనాసుపత్రులలోనూ ప్లాస్టిక్ సర్జరీ విభాగాలున్నాయి. ఈ విభాగాలలో ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీలు చేయడం జరుగుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ★

జీవనశైలి

అంపశయ్య నవీన్

ఒపీనియన్ పోల్స్



"డిసెంబర్ 12వ తేదీ నాడు జరగబోతున్న గుజరాత్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారంటారు?" అంటూ వచ్చాడు మా పక్కింటి పుల్లారావు.

"ఇట్స్ ఎ మిలియన్ డాలర్ క్వశ్చన్... పది లక్షల విలువ చేసే ప్రశ్నడిగారు మీరు.. ఆ ఎన్నికల్లో పోటీ చేస్తున్నవి ప్రధానంగా రెండే పార్టీలు కాంగ్రెస్, బి.జె.పి.. ఈ రెండు పార్టీల మధ్యనే పోటీ ఉంటుంది అక్కడ వేరే ఏ పార్టీకి కూడా పెద్ద బలం లేదు. ఈ మధ్య అక్కడ జరిగిన కొన్ని సంఘటనలు - ముఖ్యంగా గోద్రాలో ట్రెయిన్ను తగలబెట్టడం.. యాభైమందికి పైగా ప్రాణాలు కోల్పోవడం.. దాంతో గుజరాతంతా మతపరమైన సంఘర్షణలు జరగడం.. ఎన్నో అమానుషమైన, పాశవిక సంఘటనలు జరగడం.. వెయ్యి మందికి పైగా అమాయకులు తమ ప్రాణాల్ని కోల్పోవడం... ఈ మత సంఘర్షణల్ని అదుపు చెయ్యడంలో అక్కడి నరేంద్ర మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా విఫలమైపోవడమే కాకుండా ఒక పక్షాన్ని సమర్థించడం, వెనకేసుకురావడం... ఈ నేపథ్యంలో గుజరాత్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ ఎన్నికల ఫలితాలెలా ఉంటాయని ప్రపంచమంతా ఎదురు చూస్తోంది. గుజరాత్ ఓటర్లు మతతత్వ పార్టీని ఎన్నుకుంటారా? లేక అన్ని మతాలను సమాన ప్రాతిపదిక మీద చూసే లౌకిక విధానాలను అనుసరించే పార్టీని ఎన్నుకుంటారా? అన్నది ఇవాళ మిలియన్ డాలర్ క్వశ్చన్‌గా మారింది. గుజరాత్ ఎన్నికల ఫలితాల మీద ఈ దేశ భవిష్యత్తే ఆధారపడిందని నా అభిప్రాయం" అన్నాను నేను.

"మీరు న్యూస్‌పేపర్స్, న్యూస్‌మ్యాగజైన్స్ బాగా చదువుతారుగదా... మొగ్గు ఎటువైపుందంటారు?"

"కొన్ని పత్రికలూ, కొన్ని పరిశోధక సంస్థలు గుజరాత్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తెలుసుకోవడానికి కొన్ని ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించారు"

"అసలీ ఒపీనియన్ పోల్ అంటే ఏమిటో మొదలు చెప్పండి? వీటిని ఎంతవరకు నమ్మొచ్చు... కొన్ని రాజకీయ పార్టీలు ఈ ఒపీనియన్ పోల్స్‌ని నిషేధించాలంటున్నాయి... కొందరు రాజకీయ పార్టీ వాళ్ళే కొన్ని పత్రికలకు డబ్బులిచ్చి ఈ ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించమని చెబుతారనీ, వాళ్ళ పార్టీయే రేపు ఎన్నికల్లో గెలవబోతున్నదన్న ఫలితాన్ని రాబట్టుకుంటారన్న విమర్శ కూడా తరచుగా వినిపిస్తుంటుంది. ఇదంతా ఏమిటంటారు?"

ప్రజాస్వామ్య దేశాల్లో ఈ ఒపీనియన్ పోల్స్ ఇవ్వాళ చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. మొదట్లో ఈ ఒపీనియన్ పోల్స్‌ని "గాలప్ పోల్స్" అంటుండేవాళ్లు. ఎందుకంటే "జార్జి హెర్స్ గాలప్" అనే అమెరికా దేశానికి చెందిన గణాంక శాస్త్రవేత్త మొట్టమొదటిసారిగా ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన ఎన్నికల్ని నిర్వహించాడు. ఈ 'గాలప్' అనే ఆయన మొట్టమొదటిసారిగా ఈ పోల్స్‌ని నిర్వహించి, 1936లో అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారో చాలా కరెక్ట్‌గా జోస్యం చెప్పగలిగాడు. అప్పట్నించీ 'గాలప్ పోల్స్' అన్నమాట ప్రజాబాహుళ్యంలో బాగా పాకిపోయింది. ఇప్పుడు 'గాలప్ పోల్స్' అనడం మానేసి సింపుల్‌గా ఒపీనియన్ పోల్స్ అంటున్నారు. ఏ విషయంలోనైనా సరే ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలంటే ఇవ్వాళ ఈ ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించడం సర్వసాధారణమై పోయింది. ఉదాహరణకు ఇవ్వాళ అన్నిటికంటే ఎక్కువగా ప్రజల్ని వేధిస్తున్న సమస్య ఏమిటి? నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడమా? నిరుద్యోగమా? మతపరమైన సంఘర్షణలా? లంచగొండితనమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు కనుక్కో వాలంటే ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఒక సర్వే నిర్వహించాలి. అలాగే ఎన్నికల విషయంలో కూడా... రేపు జరగబోయే ఎన్నికల్లో నువ్వెవరికి ఓటేస్తావని కొందరు ఓటర్లని అడగాలి..."

"ఎంతమంది ఓటర్లనని అడుగుతారు? ఈ సర్వే నిర్వహిస్తున్న వాళ్ళతో ఓటర్లు తాము రేపు ఎవర్ని ఎన్నుకోబోతున్నారో కరెక్ట్‌గా చెబుతారన్న నమ్మకమేమిటి? వాళ్ళు ఈసర్వే జరిగినప్పుడు చెప్పిన అభిప్రాయాన్ని రేపు ఎన్నికలు జరిగినప్పుడు మార్చుకోరన్న నమ్మకమేమిటి?"

"నిజమే... మీరడిగిన ప్రశ్నలు చాలా అర్థవంతమైనవే.. అయితే ఈ ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించే వాళ్ళు ఇలాంటి అంశాలనన్నింటినీ లెక్కలోకి తీసుకుంటారు. వాళ్ళు ఓటర్లందరి దగ్గరకు వెళ్ళి రేపు మీరు ఎవరికి ఓటేస్తారని అడగరు.. ఓటర్లందరి దగ్గరకు వెళ్ళడం అసాధ్యం.. అందుకని కొంతమంది ఓటర్లని మాత్రమే శాంపుల్‌గా తీసుకుంటారు. అన్నం ఉడికిందో లేదో చూడటానికి అన్నమంతా పట్టి చూడరు గదా ఒకటి రెండు మెతుకుల్ని మాత్రమే పరిశీలించి అవి ఉడికితే అన్నమంతా ఉడికిందనే నిర్ణయానికొస్తాం గదా... ఈ ఒపీనియన్ పోల్స్ కూడా అంతే.. ఒక రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్ని ఎన్నిక చేస్తారు. ఆ నియోజకవర్గంలో రిజిష్టర్ చెయ్యబడిన కొందరు ఓటర్లను ఎంపిక చేసుకుంటారు. అలా ఎంపిక చేసుకునేటప్పుడు అన్ని వర్గాల ప్రజలు, అన్ని మతాల ప్రజలు ఉండేలా చూసుకుంటారు. మొత్తం ఓటర్లలో ఒపీనియన్ పోల్స్ కోసం ఎన్నుకోబడిన వాళ్ళు ఓ ఐదారు శాతం ఉండేలా చూసుకుంటారు.. ఇలా శాంప్లింగ్ మెథడ్ ద్వారా ఎంపిక చేసుకున్న ఓటర్ల దగ్గరకు వెళ్ళి వాళ్ళ అభిప్రాయాన్ని సేకరిస్తారు. ఈ ఐదారు శాతం మంది ప్రకటించిన అభిప్రాయాన్ని బట్టి మొత్తం ఓటర్ల అభిప్రాయం ఎలా ఉండబోతున్నదో గణాంక పద్ధతుల ద్వారా అంచనా వేస్తారు. ఈ అంచనాను బట్టి ఏ పార్టీకి ఎంతశాతం ఓట్లొస్తాయో, ఎన్ని సీట్లొస్తాయో ఉజ్జాయింపుగా చెప్పగలుగుతారు. ఇప్పుడు సాంపుల్‌గా తీసుకోబడిన ఓటర్లలో కొందరు ఎన్నికలు జరిగే నాటికి తమ అభిప్రాయాల్ని మార్చుకునే అవకాశం ఉందన్న అంశాన్ని కూడా లెక్కలోకి తీసుకుంటారు... అలా మార్చుకోవడం వల్ల ఎన్నికల ఫలితాల్లో ఏ మాత్రం మార్పుంటుందో కూడా ఊహించడానికి ప్రయత్నిస్తారు. ఇలా అన్ని అంశాలనూ లెక్కలోకి తీసుకొని ఎన్నికలకు ముందే ఆ ఎన్నికల ఫలితాలెలా ఉండబోతున్నాయో ఇవ్వాళ గణాంక శాస్త్రవేత్తలు ఈ ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించడం ద్వారా చెప్పగలుగుతున్నారు. చాలా ఆశ్చర్యమైన విషయమేమిటంటే ఈ ఒపీనియన్ పోల్స్ ఏ పార్టీ గెలవబోతున్నదని చెబుతాయో ఆ పార్టీయే గెలుస్తున్నది. ఏ ఏ పార్టీలకు ఎన్నెన్ని సీట్లొస్తాయని ముందే చెబుతున్నారో ఎన్నికలు జరిగాక ఆయా పార్టీలకు కొంచెం అటూఇటుగా అన్నే సీట్లొస్తున్నాయి. అయితే కొన్నిసార్లు ఈ ఒపీనియన్ పోల్స్ చెప్పినవేవీ నిజం కాకపోవడం కూడా జరుగుతుంది. కానీ ఇవ్వాళ బాగా అభివృద్ధి చెందిన అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ లాంటి ప్రజాస్వామ్య దేశాల్లో చాలా శాస్త్రీయంగా నిర్వహించబడే ఈ ఒపీనియన్ పోల్స్ ఎన్నికల ఫలితాల్ని ముందే చాలా కరెక్ట్‌గా చెప్పగలుగుతున్నాయి. ఈ ఒపీనియన్ పోల్స్ ఇవ్వాళ ఎంత ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయంటే చాలా మంది ఓటర్లు ఈ ఒపీనియన్ పోల్స్‌ని బట్టే తాము ఎవరికి ఓటెయ్యాలో నిర్ణయించుకుంటున్నారు. "నల్గురితో బాటు నారాయణ" అన్నట్టుగా ఓటర్లు ఓట్లేస్తున్నారు - కొందరు ఓటర్లయితే ఫలితం ముందే తెలిసిపోయింది కదా... మనం ఓటెయ్యకపోతే ఏం? అనుకొని పోలింగ్ కేంద్రాల దాకా వెళ్ళడమే లేదు... ఈ విధంగా ఈ ఒపీనియన్‌పోల్స్ ఓటర్లని ప్రభావితుల్ని చేస్తున్నాయి. కాబట్టి వీటిని నిషేధించాలని కొందరు మేధావులంటున్నారు. ఎన్నికలు జరక్కముందే ఎన్నికల ఫలితాల్ని ఈ ఒపీనియన్ పోల్ నిర్ణయించేస్తున్నాయి. ఒపీనియన్ పోల్స్ ఫలితాలను బ ఓటర్లు తాము ఎవరికి ఓటెయ్యాలో నిర్ణయించుక టున్నారు ఇలా ప్రజల అభిప్రాయాల మీదీ ఒపీనియ పోల్స్ ప్రభావం మరీ ఎక్కువైపోతున్నది. ఓ స్వతంత్రంగా ఆలోచించి ఓట్లేయకపోవడానికున్న కారణాల్లో ఈ ఒపీనియన్ పోల్స్ కూడా చేరిపోయ ధనబలం, కండబలం మొదలైన వాటితో ఒపీనియన్‌పోల్స్ బలం కూడా ఇవ్వాళ ఎన్నికల ఫ నిర్ణయిస్తున్నది. అందువల్ల ఈ ఒపీనియన్ నిషేధించాలన్న వాదనలో కూడా కొంతబలం ఉం సంఖ్యలో సర్క్యులేషన్ ఉన్న పేపర్లు ఈ ఒ పోల్స్‌ని నిర్వహించడం ద్వారా ప్రజాభి నిర్దేశించగలుగుతున్నాయి. ఇది ప్రజాస్వామ వరకు దోహదం చెయ్యగలుగుతుందన్న అం విజ్ఞులందరూ ఆలోచించాలి" అన్నాన్నేను.



మునసబుగారి కుక్క

ఓసారి మునసబుగారు నసీరుద్దీన్‌ని పిలిచి మంచి కుక్కని తెచ్చిపెట్టమన్నారు. ఆ కుక్కకి వుండాల్సిన లక్షణాల గురించి కూడా చెప్పాడు. ఆ కుక్క చూడ్డానికి భయం పుట్టించాలన్నాడు. ఎప్పుడూ గుర్రుమంటుండాలన్నాడు. నసీరుద్దీన్ కొద్ది రోజుల తర్వాత ఓ కుక్కను తెచ్చిచ్చాడు. అది చాలా మెతక కుక్క. అంటే ఎవరొచ్చినా అరవదు. కరవదు. పైగా తోకాడిస్తుంటుంది. మునసబు క్రూర స్వభావం కలవాడు. యీ కుక్కను చూసి గయ్‌మని రెచ్చిపోయాడు. 'ఏంటయ్యా యిది! నీకు చెవుడేమన్నా వుందా? ఎలాంటి కుక్కను తెమ్మన్నాను? ఎలాంటి కుక్కను తీసుకొచ్చావు?' అని ఇంతెత్తున ఎగిరాడు.

దానికి నసీరుద్దీన్ 'వినిపించుకోక పోవడమేమిటండీ? నాకు చెముడూ గిముడూ ఏమీ లేదు. మీ ఇంటి కాపలాకి ఏ కుక్క అయినా ఫరవాలేదు. కొన్ని రోజులు మీతో వుంటే చాలు. మనుష్యుల్ని కరవడమేకాదు, ముక్కలు ముక్కలుగా చీరెయ్యగలదు' అన్నాడు.

హలో...

కలం స్నేహం శీర్షిక చూస్తున్నారుగా. బాగుంటోందా! ంతమంది చిన్నారులు ఎంతో ఆసక్తిగా తమ ఫొటో కూడా పిస్తున్నారు. అందుకు వారిని అభినందించాల్సిందే. కాని క్కువ మంది నేస్తాలు తమ పేరు, ఊరు, క్లాసు, హాబీలు మాత్రమే రాసి పంపిస్తున్నారు. ఫొటో పంపించడంలేదు. ఇకనుంచి మీ వివరాలతోపాటు ఫొటో కూడా జతచేయాలి. సరేనా!

కవల పిల్లులు ఏవి?



పై బొమ్మలో ఆరు పిల్లులున్నాయి. ఇందులో రెండు పిల్లులు అచ్చుగుద్దినట్టు ఒకేలా వున్నాయి. ఇంకా మీకు అర్థమయ్యేట్టు చెప్పాలంటే కవల పిల్లుల్లా వున్నాయన్నమాట. అవేంటో కనుక్కోండి చూద్దాం. అంతేకాదు నేస్తాలూ... ఆ రెండు పిల్లులు ఏవో కార్డుమీద రాసి మాకు పంపాలి. మీ పేరు ప్రచురిస్తాం. గతవారం చెట్టుమీద ఎన్ని పక్షులున్నాయో లెక్కించమని అడిగాం కదా? లెక్కించారా? మొత్తం 21 పక్షులు.

గతవారం జవాబులు

క్విజ్ 33 సమాధానాలు

1.జనరల్ డయ్యర్ 2. మౌంట్‌బాటన్ 3. అక్బర్ 4. అల్లసాని పెద్దన 5.12 6. ఖాట్మండు 7. పత్రహరితం 8. గాంధీ 9. వేప 10. శ్రీనాథ్

★

1-12-02 సంచిక క్విజ్‌కు

సరైన సమాధానాలు రాసిన వారు :

కట్ట నాగయ్య, చిలుకూరు, నల్లగొండ
సిహెచ్.శ్రీలేఖ, మమత హైస్కూల్, నల్లగొండ
ఎన్.హేమంత్ కుమార్, టెక్కలి, శ్రీకాకుళం
పవన్ కుమార్, మహబూబ్‌నగర్
శారద, బ్రాడీపేట్, గుంటూరు

క్విజ్ సమాధానాలు ఆదివారం నాడే రాసి వెంటనే పోస్ట్ చేయండి. అప్పుడు మీ పేరును పత్రికలో ప్రచురించే వీలుంటుంది.

రుక్మిణి

మా ఊర్లోకి 'ఆయన గారు' వచ్చీ రావడంతోనే రావిచెట్టు కింద దుప్పటి అవీ పరచి సంచీ సామాను సదురుకుని, కుదురుగా కూచుని మమ్మల్నందర్నీ తగులుకోడంతో పెద్ద వింతేమీ అనిపించలేదుగానీ... మా సర్పంచ్ బాబుగారు ఆదరాబాదరాగా వచ్చి 'ఆయన'గారి మెళ్ళో బారెడు దండా అదీ వేసి 'నక్కవినయం'తో పక్కనే కాసేపు నిలబడి, వేగంగా పంచె ఎగదోసుకుంటూ ఇంటి ముఖం పట్టడవే చాలా వింతగా వుంది!

"ఎదురు లేని యిసపు దురద చాలా డేంజరు... ఇదిగాని వచ్చిందంటే సచ్చినారన్న మాటే! ఇది ఎట్లా వస్తుందీ... ఎట్లా తగులు కుంటుందీ అన్నది.... అబ్బో... అది ఇప్పటికే దేశదేశాల్లో కొంత తెలిసినా... ఇంకా తెలవాల్సింది చాలా వుంది..."

జక్కులోడు తేరిపార జూశాడు. దుప్పటి మీద బాసిం పీటేసుకున్న మనిషి మాంచి రంగులో మిసమిసలాడుతున్నాడు. బొట్టూ... గిట్టూ... కట్టుపంచె.. మెడలో తాయెత్తులు... చెవులకు జుంకీలు.. అబ్బో... ఆకాశం నుండి ఊడిపడ్డ అపర పరమాత్ముడిలా అట్లా వున్నాడు. మరి ఆయనగారు చెప్తున్న మాట వింటుంటే 'యమలోకం' యెట్ట యెదురుగా కండ్లబడి గుండెల్లో గుబులు గుట్టలుగా పేరుకుంటుందాయె!

"అదెట్ల వస్తదో... తరవాత తగులుకుందురుగాని... అది రావటం ఎట్లా... వంటరిగా వస్తదా... గుంపుగా... గోలగోలగానా... బ్యాండుమేళం... టపాసు దెబ్బలతో తగలబడుతుందా..." వీరసామి పొద్దున్నే నాటుసారా పీకి ఆ కైపులో కిసకిసమని అందర్నీ నవ్వించే ప్రయత్నం చేశాడు.

"ఈ 'ఎయిదు' అదే 'యిసపు దురదకు' విరుగుడు లేదు. జనాభా తరుగుకే! వచ్చింటే గుట్టు చప్పుడు కాకుండా ఒంట్లో చీకటి కన్నం దొంగలా చేరిపోయినా, మనకేం తెలవక పోయినా అది తన పని తాను కానిచ్చేస్తుంది. లోలోపల ఉడుకు... తడవ తడవకూ వురుకు... అబ్బో... మొత్తం ఎముకలు బొమికెల్ని పిండి పిండిచేసి ఆవిరి చేసి పారేస్తుంది.."

"వామ్మో... ఆవిరే... బునబునమని చెవుల్నుండి... ముక్కుల్నుండి 'తుస్సు'మనిగాని వస్తే మనం ఖతవే.. ఓర్నాయినో"! వీరసామి గుండెలు బాదుకున్నాడు.

"మా వూర్లో అట్లాంటి 'యిసపు దురద' ఎవనికీ రాలేదుగద సామీ..!" జక్కులోడు చంకలో గోక్కుంటూనే గొణిగాడు.

"మూర్ఖత్వం... అజ్ఞానం... అది రావడం వరకే దానివంతు... వచ్చిందాకా తెలుసుకోకపోవడం నీ మూర్ఖం! అది వచ్చిందంటే 'హరీ'మని టపాకాయలా వేలిపోవడమే నువ్వు చేయగలిగింది. ఆసియా... ఆఫ్రికా... లాటిన్... బూటాన్... అసలు ప్రపంచకం మొత్తం మీద జనాలు తెలిసీ తెలవక కుప్పలు తెప్పలుగా చచ్చి వూరుకుంటున్నారు. ఆడా-మగా తేడాలేదు... పిల్లా పాపా లెక్కలేదు... వయసూ... రంగు... కులం గిలం జాన్తానై! ఎపుడు ఏమూల నుండి ఎవడి ఒంటిమీద పడుతుందో ఎవడికీ తెలవదాయె! తెలిసీ నయం చేసుకుందామంటే దానికి మింగడానికి మాత్తర్లు లేవు... పొడిపిచ్చుకోడానికి సూదిమందులే లేవు - నాకుదామంటే పసర్లూ... లేహ్యాలూ అస్సలు లేవాయె!"

అమోఘంగా... అనర్గళంగా ఏకబిగిన 'ఎయిదు' గురించి ఆయన గారు చెబుతుంటే అంతపొద్దున్నే అందరికీ చలిచెమట్లు కమ్ముకున్నాయి. ఇదెక్కడి మాయదారి పీకులాటరా అని భయభ్రాంతులై ఎక్కడి జనాలక్కడ కూలబడిపోయి చెవులప్పగించి వింటున్నారు - అప్పటికి ఆ కానరాని 'ఎయిదు' భూతం దెబ్బ జనాలను కకావికలు చేసి పారేసింది. వీరసామిగాడి సారా నురుకు సగం వరకూ తగ్గిపోయింది!

"అయితే మేం అందరం గుళ్ళో భజనలకు తగులుకోవాల్నా... పాటలు పీకాల్నా... కీర్తనలు చెయ్యాల్నా... ఎట్లా... ఆ 'ఎదురులేని యిసపు దురద' దెబ్బనుండి బయట పడాలె సామీ..." జక్కులోడు భయభ్రాంతుడై దొంతు కాళ్ళమీద ఆయనగారికెదురుగా కుదురుగా కూర్చుని అడిగాడు. ఆయనగారో ఎగశ్వాస పీకాడు-

"ఇది నయం కాదు కాబట్టి దీనికి 'టీకా' దెబ్బే సరయింది. అట్లాంటి టీకా మందు టోకున మీకు ఉచితంగా అందించడానికే నేను కంకణం కట్టుకున్నా... అదీ గాక పొరుగు దేశమే నాది. నేనేం పరాయి వాడ్ని కాదు. మీ సర్పంచ్ బాబుగారూ నేనూ గోచీ కట్టుకుని గోళీకాయలాడుకోకున్నా... గోత్రాలు కలిసిన వాళ్ళం... అపుడపుడు మా దేశానికి యాత్రల పేర్న బాగా రావడం వల్ల మాలిమైపోయాం... అబ్బో.."

జనంలో కాస్తంత కలకలం చెలరేగింది. ఈ 'టీకాదెబ్బ' టోకున తమ మీద ఎట్లా పడుతుందో... అదెట్లా ఇంతమందికీ గుచ్చి తమనేం చేయబోతున్నారో అర్థం గాక వాళ్ళ గుండెలు గుబగుబలాడాయి!

"మీ మొత్తం జనాల గురించి ఫర్వాలేదని నేనే సర్వే చేయించాను. ఆడామగా, పిల్లా పితుకూ అందరికీ ఇది తగులుకునే అవకాశం ఉందని తెలిసింది. 'ఎయిదు' దెబ్బ మీకు బాగా తగిలిందంటే మా రాజ్యం కకావికలైపోతుంది. మీరంతా క్షేమంగా వుండాల! అట్లా వుంటేనే అందరికీ మంచిది. మీ టోటల్ జనాభాకి టీకా మందు 'ప్రయోగ పూర్వకంగా' ప్రథమ ప్రయత్నంలో తగలనిస్తే ఆనక అప్రయత్నంగా అది అందరికీ అలవాటై పోద్ది! కాస్తంత మెరుగ్గా ఫలితాలు కనబడితే అంతో ఇంతో ధర నిర్ణయం చేసుకుని మీ ఊళ్లోనే ముమ్మరంగా మందు తయారు చేయాలని మా ఆలోచన."

జనం గడబిడగా అటూ ఇటూ కదిలారు. ఏదో 'ప్రయోగం' అన్న మాట వినపడగానే జక్కులోడి గుండె అడుగు జారినట్లయింది. మనూర్లో కంపెనీ అంటాడు. అంతా తిక్కతిక్కగా వుంది కాబట్టి తెగేసి అడిగాడు.

'ఎయిదో....ఖయిదో... మా చావు వేం చస్తే మీ ముల్లేం పోయిందటా... అంత డబ్బు ఖర్చు పెట్టి అన్ని డోసుల మందు మా ఒంట్లో కెక్కిస్తే మీ ఇంట్లోకి ఏం ఒరిగిపోతుందీ.. దీని మతలబేందో అర్థం కావట్లేదూ...!" అని నసుగుతూనే అడిగాడు.

"అయ్యో... ఈ సకల ప్రపంచం సురక్షితంగా... ఈ అపార మానవ వనరులు సుబ్బరంగా వుండకపోతే మాలాంటి వాళ్ళ వ్యాపారాలు... మందులు... మాకులు... పిన్నీసులు... పిచికారీలు.. కొనేదెవడు? వాడకందారెవడు? అందుకే మీ ఆరోగ్యమే మా సౌభాగ్యం! మీరుంటేనే మేం... మీరందరూ అట్లా అంటురోగాల్తో... చవట జబ్బుతో అన్నీ తగిలించుకుంటే ఇక మా సరుకులు చేసే కార్ఖానాలు ఖాళీ... అదంతా ఎందుకూ ముందీ 'ఎదురులేని యిసం దురద' టీకాల వేటూ పడితే, దాని ఫలితం చూసి పూరా ప్రపంచం మీద వాడకం పెడతాం! మళ్ళా మరో కొత్త జబ్బు రాబోతుంది.. దాని గురించి వివరంగా మీ బాబుగారు...

అపుడే వచ్చిన యాద్గిరి జక్కులోడ్ని లేపి బరబరా బయటకు లాక్కువచ్చాడు. "ఒరే... వీడో పెద్ద కోటీశ్వరుడు... బటాచోర్... వీడూ, మన బాబుగారూ మిలాఖత్.. మన దేశంలో వాడి వ్యాపారం సులాగ్గా సాగిపోవడానికే జనాల మీద చేసే ఈ ప్రయోగం.... ఇద్దరూ కలిసి ఉన్న జబ్బులకు లేని మందులూ, లేని జబ్బులకు ఉన్న మందులూ... అమ్ముకునే కంపెనీ తెరవబోతున్నారు. మన జనాలందరూ 'ప్రయోగ పక్షులు'. అది వాడినాక అడ్డం పడ్డా... అదిరి పడ్డా... వాడికేం బాధ్యతలేదు. అట్లాంటి ఒప్పందాలను అందుకునేందుకే ఈ దానధర్మాల నాటకం! అదో పసలేని జబ్బూ... ఇదో పనిలేని ప్లానూ..

యాద్గిరి ఇక్కడ... ఆయనగారక్కడ లొడలొడ వాగుతూనే వున్నారు!

★

నూతన ఆశాకిరణాలు కార్తిక్, బంగర్


సంజయ్ బంగర్

ఎం.కె. రాంప్రసాద్

మురళీ కార్తీక్

విండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 4-3 తేడాతో కోల్పోయినప్పటికీ ఇద్దరు క్రీడాకారులను అందించింది. ,మామూలుగా నిదానంగా ఆడే సంజయ్ బంగర్ వన్డేల్లో తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రెండు మ్యాచ్‌ల్లో భారత గెలుపులో కీలకపాత్ర పోషించాడు.. ఇంతకుముందు అవకాశం లభించినప్పటికీ ఆఫ్ స్పిన్నర్ మురళీ కార్తిక్ రాణించలేకపోయాడు. పట్టుదలతో కఠోరశ్రమ చేసి తిరిగి జట్టులో స్థానం పొందగలిగాడు. అనిల్ కుంబ్లే విఫలం కావడంతో సెలెక్టర్లు అతన్ని ఎంపిక చేశారు. విండీస్‌తో జరిగిన సిరీస్‌లో రాణించడంతో న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు అతన్ని ఎంపిక చేశారు. వన్డే సిరీస్‌కు ఉంటాడా లేక తిరిగి కుంబ్లేకే పిలుపు ఇస్తారా అన్నది ఇంకా తెలియలేదు. ఏమైనా న్యూజిలాండ్‌తో టెస్టుల్లో అతడు రాణించడంపై ఇది ఆధారపడుతుంది. వరల్డ్‌కప్‌కు తనను ఎంపిక చేస్తారనే నమ్మకం కార్తిక్‌కే లేదు. ఏమైనా బంగర్, కార్తీక్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

దేశంలో అత్యుత్తమ స్పిన్నర్‌గా భారత వైస్ కెప్టెన్ రాహుల్ ద్రావిడ్ నుండి ప్రశంసలు అందుకున్న ఆఫ్ స్పిన్నర్ మురళీ కార్తిక్ ఇటీవల విండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రాణించాడు. అతని బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో విండీస్ బ్యాట్స్‌మెన్ తడ బాటుపడ్డారు. 23 ఏళ్ల ఈ స్పిన్నర్ ఇప్పటివరకూ నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడంటే ఆశ్చర్యం కలగకమానదు. అతడు ఎందుకో సెలెక్టర్లకు అంతగా నచ్చలేదు. న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు అతన్ని ఎంపిక చేశారు. తనపై వచ్చే వ్యాఖ్యలకు తాను కలవరపడబోనని, జట్టు సభ్యునిగా తగిన విధంగా రాణించాలన్నదే తన తపనని అతడు అంటుంటాడు. దేశం తరఫున ఆడి వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీసుకోవడమే తన ధ్యేయమని ఒక వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. విండీస్‌తో జరిగిన సిరీస్ తనకు అత్యంత కీలకమైనదని, ఆత్మ విశ్వాసం ప్రోది చేసుకోవడానికి ఇది తోడ్పడిందని పేర్కొన్నాడు. అంతర్జాతీయ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ఈ సిరీస్ దోహదం చేసిం దని చెప్పాడు. స్పిన్ బౌలర్‌గా సత్తా చూపాలని భావించానని, ఇందులో విజయం సాధించడం తనకు సంతృప్తి మిగిల్చిందని పేర్కొన్నాడు. నేను ఆడిన మూడు స్టేడియాలు బ్యాట్స్‌మెన్ పాలిట స్వర్గధామాలని, పైగా విండీస్ బ్యాట్స్‌మెన్ మంచి ఫామ్‌లో ఉన్నారని తెలిపాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తే విజయం తథ్యమనే విషయం తనకు అవగతమైందని పేర్కొన్నాడు. దురదృష్టవశాత్తు భారత జట్టు స్వల్ప తేడాతో సిరీస్ కోల్పోయింది. జట్టుకు సిరీస్‌లో విజయం సంపాదించి పెట్టడం తనను ఎక్కువగా సంతోష పరుస్తుందన్నాడు. గత రెండేళ్లుగా తాను అవకాశాలు పొందలేకపోయానని, దీనితో మరింత కష్టపడి ఎలాగైనా జట్టులో తిరిగి స్థానం పొందాలని పట్టుదల వహించానని తెలిపాడు. దేనినీ తాను తక్కువగా అంచనా వేయబోనని, పరిత్యజించే తత్వం తనది కాదని పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌లో వికెట్లు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తాయని, నిలకడగా బౌలింగ్ చేస్తే హర్భజన్ సాహచర్యంలో తాను రాణించ గలనని ఆశిస్తున్నట్లు తెలిపాడు. ఇంతకుముందు న్యూజిలాండ్‌లో ఆడిన అనుభవం హర్భజన్‌కు ఉందని, ఇది జట్టుకు ఎంతగానో ఉపకరించగలదని పేర్కొన్నాడు. వరల్డ్‌కప్‌లో ఆడే అవకాశం తనకు లభిస్తుందా, లేదా అనే విషయం గురించి తాను అప్పుడే ఆలోచించడం లేదన్నాడు. తన దృష్టంతా న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌పైనే ఉందన్నాడు. వరల్డ్‌కప్‌కు ఎంపిక కావడం ఉద్వేగాన్ని మిగిల్చే అనుభవమేనన్నాడు. ఇక ఓపెనర్ శివసుందర్ దాస్ వరుసగా విఫలం అవుతుండటంతో అవకాశం పొందిన సంజయ్ బంగర్ ఇప్పటివరకూ పది టెస్టుల్లో ఆడాడు. ఓపెనర్‌గా నిలదొక్కుకున్నాడు. వన్డేల్లో కూడా అనూహ్యంగా రాణించి సత్తా చాటుకున్నాడు. తన స్థాయం ఖాయమనే మితిమీరిన నమ్మకం తనకు లేదని పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌లో రాణించాలంటే అంకితభావం అవసరం. ఇది తనకు ఉందని అతడు అనేకమార్లు నిరూపించుకున్నాడు. అవసరం వస్తే టెస్టుల్లో జిడ్డు బ్యాటింగ్‌కాక అటాకింగ్ గేమ్ ఆడాలనేది అతని ఆకాంక్ష. ఇది న్యూజిలాండ్‌లో తీరగలదని ఆశిద్దాం. అటాకింగ్ గేమ్ ఆడే వీరేంద్ర సెహవాగ్ రెండో ఎండ్‌లో ఉండగా బంగర్‌కు అవకాశాలు రావడం కష్టం. ఆల్‌రౌండర్‌గా నిరూపించుకునేందుకు అతడు బౌలింగ్‌పై మరింత దృష్టి పెట్టడం అవసరం. బంగర్ జట్టులో ఉండగా భారత్ ఇప్పటివరకూ టెస్టుల్లో ఓడిపోలేదు. అతడు నిదానంగా బ్యాటింగ్ చేస్తుండటంతో రాహుల్ ద్రావిడ్ 'బుద్ధ' అనే నిక్‌నేమ్ పెట్టాడు. ★

బింగి సత్యనారాయణ

అభిమానం

వ్యాను కిటికీలోంచి పల్లెటూళ్ళ అందాల్ని చూస్తూ ప్రయాణం చేస్తున్నాను. జూలూరు 1 కి.మీ. అని రాసి ఉన్న బోర్డుని చూశాను. అప్పటిదాకా ఉత్సాహంగా వున్న నాలో ఆ ఊరు దగ్గర పడుతుండటంతో ఏదో తెలియని కలవరం, ఆర్తి కమ్ముకున్నాయి. ఎంత వద్దనుకున్నా కళ్ళు బరువెక్కుతూనే ఉన్నాయి. పదిహేను సంవత్సరాల తర్వాత, నేను పుట్టిన ఊరికి వెళుతున్నాను. అప్పటిదాకా నిద్రించిన నా మనసు మేల్కొంది. స్మృతులకు ప్రతీకగాను, అనుభూతులకు వేదికగాను గోచరించింది. ఏకాంతంలో కళ్ళు మూసుకున్న ప్రతిసారీ, ఊరు, ఊరి జ్ఞాపకాలు నా గుండెను తడితడిగా తాకి బరువెక్కించేవి. మమతానుబంధాలు వెల్లివెరిసే ఆ ఊరి దారికి అటు ఇటు కనువిందు చేసే పచ్చని పొలాలు, పొలాల్లో పని చేసే జనాలు పాడుకునే పాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మేము ప్రయాణిస్తున్న సంచార వైద్యశాల వ్యాను జూలూరు గ్రామపంచాయతీ భవనం ముందు ఆగింది. వ్యాను కోసం ఎదురు చూస్తున్న చాలా మంది జనం షామియానాల కింద కూర్చున్నారు. నా ముందు కూర్చున్న డాక్టర్లు దిగారు. నేను ఊరి నేలపై అడుగు పెట్టగానే గుండె బరువెక్కింది. కళ్లలో నీళ్లు తిరిగాయి. స్వచ్ఛమైన అక్కడి గాలిని స్వేచ్ఛగా గుండెనిండా పీల్చుకున్నాను. మనసు చాలా ఆనందంగా ఉంది. చుట్టూరా కలయజూశాను. అప్పటికీ ఇప్పటికీ ఊరు చాలా మారింది. ఇళ్లు, రోడ్లు, విద్యుత్ దీపాల, నీటి కుళాయిలతో అభివృద్ధి చెందినట్టుగా అనిపించింది. ఖద్దరు బట్టలు ధరించిన ఓ పెద్ద మనిషి హడావుడిగా మా దగ్గరకొచ్చి "నమస్కారమండీ!" అన్నాడు రెండు చేతులు జోడించి.

"నమస్కారం!" అన్నాను మా డాక్టర్ల బృందంతో పాటు. ఇదివరలో ఈ ఊరొచ్చిన డాక్టరు వైపు చూసి, వచ్చిన వ్యక్తి ఎవరన్నట్లుగా కనుబొమ్మలతో సైగ చేసి ప్రశ్నించాను.

ఈ ఊరి సర్పంచ్ అని చెవిలో మెల్లిగా చెప్పాడు.

"ఈసారి చాలా మంది వచ్చినట్టున్నారు" అన్నాడు మా బృందంలోని ఓ డాక్టర్ ఎదురుగా ఉన్న సర్పంచ్‌నుద్దేశించి.

"మీరీరోజు వస్తున్నారని వారం రోజుల నుండి ప్రచారం బాగా చేశామండీ!" అన్నాడు సర్పంచ్ చిరునవ్వు చిందిస్తూ.

సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన పేషెంట్లని పరీక్ష చేసి మా వద్దనున్న ఇంజక్షన్స్ చేసి, మెడిసిన్స్ ఇచ్చి పంపించేశాము. తిరుగు ప్రయాణానికి సిద్ధమైన మా బృందానికి, నేను రేపు వస్తానని చెప్పి పంపించేశాను. ఈ ఊరికి బయలుదేరేముందు అనుకున్న ప్రకారం నా చిన్నప్పటి ఇంటి వైపు అడుగులేశాను. నడుస్తున్న నన్ను మన ఊరి రామయ్య, జానకమ్మల కొడుకని చూసిన ఏ ఒక్కరూ పోల్చుకోలేకపోయారు.

పదిహేనేళ్ల క్రితం ఊరిలోని కరువు పరిస్థితుల వలన మా కుటుంబం అప్పుల పాలుకావటం, ఉన్న ఇల్లు, పొలం అప్పుల వాళ్లకి జప్తు చేసేశారు నాన్నగారు. ఆ తర్వాత నాన్న చేతిలో చిల్లిగవ్వలేదు. బాగా బతికి చితికిన కుటుంబం కావటంతో, ఒకరిని చెయ్యి చాపటం కాని, ఒకరికింద పని చేయటానికి నాన్నగారికి ఆత్మాభిమానం అడ్డొచ్చింది. పువ్వులమ్మిన చోట కట్టెలమ్మటం ఇష్టం లేని నాన్నని, ఆ సమయంలో ఆదుకొంది పెదనాన్నగారే! పెదనాన్నగారంటే నాన్నగారి బాల్యస్నేహితుడు. పట్నం వెళతానని నాన్నగారు పెదనాన్నతో అంటే ఉదారంగా కొంత డబ్బిచ్చి పట్నం పంపించాడు. ఆ డబ్బునే నాన్న పెట్టుబడిగా పెట్టి లక్షలు సంపాదించాడు. నన్ను వేరే రాష్ట్రంలో ఎం.బి.బి.ఎస్. చదివించి డాక్టర్‌ని చేశాడు. నాన్న, పెదనాన్న కొన్నాళ్లు ఉత్తర ప్రత్యుత్తరాలలోనే కుశలాలు తెలుసుకునే వారు. నాన్న బిజినెస్ బిజీలో పడి కొన్నాళ్లకు అదీ మరిచిపోయాడు. నేను మాత్రం పెదనాన్నని ముఖ్యంగా పెద్దమ్మ సావిత్రమ్మని మరచిపోలేదు. మరచిపోనుకూడ. అమ్మ కన్నా ఎక్కువగా ప్రేమ చేసేది. కారణం పెళ్ళయి చాలా రోజులైనా సంతానం లేకపోవడంతో పెద్దమ్మకు నేనే కన్న కొడుకుకన్న మిన్నయ్యాను. బడికెళ్ళడానికి బోలెడు సమయం ఉన్నాం, ఏదో నెపంతో నేను మా ఇంటి నుండి త్వరత్వరగా బయటపడి పెద్దమ్మ ఇంట్లో గడిపేవాణ్ణి ఆలోచనలతోనే మా అమ్మినింటి చేరువలోకి వచ్చి నిల్చున్నాను. అల్లంత దూరంనుండే ఆప్యాయంగా చేతులు చాచి పిలిచినట్టుగా అనిపించింది. మెల్లిగా అడుగులేస్తూ దగ్గరగా వెళ్ళాను. పాడు పడిన ఇల్లులా ఉంది. వాకిలికెదురుగా నున్న సిమెంట్ చప్టాపై కూర్చుని కళ్లు పెద్దవిగా చేసుకుని చూశాను. గొంతు మూగబోయింది. తీక్షణంగా చూస్తున్నా నా కళ్లలోంచి నీళ్ళు జలజల రాలాయి. కళ్ళు తుడుచుకొని అటుగా వెళ్తున్న వ్యక్తిని పిలిచాను.

"ఏంది బాబూ!" అన్నాడు వినయంగా.

"ఈ ఇంట్లో ఎవరూ ఉండటం లేదా?"

"ఔను బాబు. ఈ ఇంట్లో ఉండే వాళ్లు రెండు సంవత్సరాల క్రితం పట్నానికెళ్లారని" చెప్పి వెళ్లిపోయాడతను. అక్కడ నుండి లేచి ఇంటి లోపలికి కుడి కాలుపెట్టాను. నలువైపుల కలియజూశాను. పేరుకు పోయిన బూజు, చెత్తా చెదారం, పిచ్చుక గూళ్లతో అస్తవ్యస్తంగా ఉంది. నా చూపులు హాలు గోడమీదకి మరలాయి. దగ్గరగా నడిచాను. చిన్నప్పుడు నేను వేసిన కృష్ణుని బొమ్మ రంగు వెలసి ఇప్పటికీ అలాగే ఉంది. తీక్షణంగా చూస్తూ ఆ పెయింటింగ్‌ని సుతారంగా నిమిరాను. గుండె బరువెక్కి ఆ గది నుండి పక్కగది వైపు నడిచాను. వేస్తున్ననా అడుగుల చప్పుడు ప్రతిధ్వనిగా తోస్తోంది. నాన్న పడుకునే చోటు, అమ్మవంట చేసే గది, పెరట్లో తాతయ్య, నానమ్మ, నన్నాడించిన చోటు చూస్తుంటే, అప్పటి స్మృతులు వాస్తవంగా కళ్ల ముందు కదలాడాయి. ఇల్లంతా చాలా సేపు తిరిగి వాకిట్లోకి వచ్చాను. వెళుతున్న నన్ను ఇల్లు బాధతో పిలిచినట్టుగా తోచి, వెనుతిరిగి చూశాను. మనసులో ఒక ఆలోచన మెదిలింది. దానిని త్వరలోనే ఆచరణలో పెట్టాలని నిశ్చయించుకుని పెద్దమ్మ ఇంటివైపు కదిలాను. మా ఇంటి నుండి రెండు, మూడు ఇళ్లు దాటిన తరువాత వుండే పెద్దమ్మ ఇంటి స్థానంలో బంగళా ఉంది. ఆ ఇంట్లోకి వెళ్లి వాకబు చేయగా పెదనాన్న చనిపోయాడని, పెద్దమ్మ ఊరి చివరన గుడిసెలో ఉంటోందని, ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలని తెలిసింది. వారు చెప్పిన వివరాలతో పెద్దమ్మ గుడిసె దగ్గరకు చేరాను. పెద్దమ్మ నీళ్ల కడవను గుడిసెలోనికి ఎత్తుకుపోతోంది. మనిషి చాలా మారింది. నల్లబడి ఎముకలగూడులా తయారైంది. ఎదురుగా వెళ్తున్న నన్ను తదేకంగా చూస్తోంది పెద్దమ్మ. చేరువగా వెళ్ళిన నన్ను చూసి, ఆలోచనలతో ముడుచుకున్న కనుబొమ్మలుపైకి లేపింది. ఊళ్ళో ఎవ్వరూ గుర్తు పట్టని నన్ను పెద్దమ్మ చూడగానే క్షణాల్లో పోల్చుకున్నట్టుగా పెదవిపై నవ్వు విసిరింది. నా దగ్గరగా వచ్చి కళ్లలోకి సూటిగా చూసి, హత్తుకొని బావురుమంది. పెద్దమ్మతో పాటు నా కళ్ళు

చెమర్చాయి.

"బాగున్నావా బాబూ!" అంది కొంగుతో కళ్లు తుడుచుకుంటూ.

ఆఁ!" అన్నాను జీరస్వరంతో.

"అమ్మా, నాన్న"...

బాగానే ఉన్నారన్నట్టుగా తలాడించాను.

"లోపలికి రా బాబూ!" అంది తనుముందు నడుస్తూ.

గుమ్మం చిన్నదిగా ఉండటంతో తలవంచి లోనికి వెళ్ళగానే తాటాకు చాపవేసి నా ముందర కూర్చొంది.

"ఇన్నాళ్ళకి గుర్తొచ్చిందా బాబూ ఈ పెద్దమ్మ."

".....'

నేను పోయే లోపు నిన్ను చూస్తానో లేదో అనుకున్నాను. కాని ఇన్నాళ్లకు చూశాను. దొరబాబులా అయ్యావు." అంది కళ్లు కాస్త పెద్దవిగా చేసుకొని ఆనందంగా మళ్ళీ తనే.

"ఇప్పుడేం చేస్తున్నావు బాబూ."

"డాక్టర్నయ్యాను పెద్దమ్మా."

"ఏంటీ! డాక్టర్వయ్యావా!" అంది ఆశ్చర్యంగా.

"ఔను పెద్దమ్మా. నిజం చెప్పాలంటే నేను కాని, మా కుటుంబం గాని ఓ మంచి పొజిషన్‌లో ఉందంటే అది మీ దయే!"

"మా దయ ఏముంది బాబూ! ఆ దేవుడి దయ ఉంటే చాలు."

పెద్దమ్మ చాలా సేపు మా ఇంటి విషయాలు అడిగి తెలుసుకుంది. కాని నాకు చాలా సేపట్నుంచి పెదనాన్న విషయం అడగాలని ఉన్నా ఎలా మొదలు పెట్టాలో తెలీటం లేదు.

"పెద..నా..న్న" అన్నాను అప్రయత్నంగా.

పెద్దమ్మ కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఖిన్నకుండిపోయింది. వేదాంత ధోరణిలో చిన్నగా నవ్వి.

"మంచంలోనే నవ్వుతూ ఉన్నవాడు గుండెపోటు వచ్చి క్షణాల్లో కన్నుమూశాడు." అంది నిట్టూర్పుగా. నేను మౌనంగా ఉండిపోయాను. తనే మళ్ళీ,

"పెదనాన్న సంపాదించిన పొలం పుట్రంతా, వాళ్ళ అన్నదమ్ములే తమ దగ్గర అప్పులు చేశాడని, అప్పు పత్రాలు రాసుకోక, నోటిమాట మీద ఇచ్చామని నిర్దాక్షిణ్యంగా ఇంట్లోంచి బయటికి గెంటేశారు బాబూ!" అంది కన్నీరు మున్నీరుగా విలపిస్తూ.

పెద్దమ్మ పరిస్థితిని చూసి జాలివేసింది.

"మరిప్పుడు ఏం చేస్తున్నావు పెద్దమ్మా!" అన్నాను.

కూలీ పని నాయనా! అది కూడా దొరకటం లేదు. మేము చేసే పనులన్నీ కొత్తగా వచ్చిన మెషిన్లు చేస్తుండటంతో, ఆ పని కూడా దొరకటం కష్టమై పోతోంది. ఊరిలోన్ని సగం మంది బతుకుదెరువు కోసం పట్నమెళ్ళారు."

"నువ్వూ రావచ్చుగా పెద్దమ్మా."

"ఈ ఊరు విడిచి రాలేను బాబూ! ఈ ఊరికీ, నాకూ చాల్లా ఏళ్ళ అనుబంధం ముడిపడింది. మీ పెదనాన్నతో కలిసి బతికిన ఊరు. ఆయన పోయినా ఇక్కడే నేనూ పోవాలి" అంది దీపం వెలిగిస్తూ.

వెళ్ళొస్తాను పెద్దమ్మా అని అనాలని ఉన్నా, పెద్దమ్మ ఎక్కడ నొచ్చుకుంటుందోనని పైకి అనలేకపోయాను. ఏమిటో ఈ విధి వైపరీత్యం. ఓడలు బండ్లు, బండ్లు ఓడలవుతాయంటే ఇదేనేమో! ఎలా బతికిన పెద్దమ్మ కుటుంబం ఇంత దీనస్థితిలో ఉంది అనుకున్నాను మనసులో. ఇంతలో బయట నుండి అమ్మా అంటూ హుషారుగా వచ్చిన ఇద్దరమ్మాయిలు నన్ను చూసి మౌనంగా పెద్దమ్మ చేరోపక్కన కూర్చున్నారు. ఎడమవైపు కూర్చున్నమ్మాయి "ఎవరే ఆయన?" అంది పెద్దమ్మ చెవి దగ్గర గుసగుసగా. ఆ మాట నా వరకు వినబడింది.

"అన్నయ్యే!" అంది నా వైపు చూపిస్తూ.

"అంటే, నువ్వు రోజూ చెప్పే సత్యమన్నయ్యా అమ్మా!" అన్నారిద్దరూ నా వైపు ఆశ్చర్యంగా చూస్తూ.

"అవునమ్మా!"

ఇద్దరి మొహాలు ఆనందంతో వెల్లివిరిశాయి. వారి కంటే ఆనందంతో నేను ఉప్పొంగిపోయాను. పెద్దమ్మ మనసులో నిత్యం నేను కదలాడుతున్నందుకు. అమ్మాయిలిద్దరిని దగ్గరగా రమ్మని తలతో సైగ చేశాను. లేచి వచ్చి నా పక్కన కూర్చున్న వారి బట్టల్ని చూశాను. అతుకులు వేసి కుట్టిన బట్టల్ని చూసి కడుపు తరుక్కుపోయింది.

"ఏమి పేరమ్మా?" అడిగాను పెద్దగా ఉన్న అమ్మాయి వైపు చూస్తూ.

"నా పేరు రాణి. చెల్లిపేరు వాణి!"

"ఏం చదువుతున్నారు?"

"చెల్లి ఐదు, నేను ఏడు." అంది రాణి తడబడకుండా.

"ఏదో బాబూ. నా వంట్లో శక్తి ఉన్నన్ని రోజులూ చదివిస్తాను. పెదనాన్న ఎప్పుడూ అనేవాడు. అమ్మాయిలిద్దర్నీ పెద్ద చదువులు చదివించాలని, కాని, ఆయన మధ్యలోనే..." అంటూ లేచి మేకుకు తగిలించిన సంచి తీసుకొని, "రాణీ ఇలారా!"అంది బయటకు నడుస్తూ. కొంగుముడివిప్పి అందులో ఓ నోటు, సంచి ఇచ్చి ఏదో చెప్పటంతో రాణి పరుగు లంకించింది. లోనికొచ్చి నాతో మళ్ళీ మాటల్లో పడ్డది.

"పెద్దమ్మా! మేమున్న పాతిల్లు ఇప్పుడు అమ్ముతారా?"

"అమ్ముతారు బాబూ! కొనేవాడు లేకగాని ఈ ఊళ్లో ఎంత తక్కువకైనా ఇల్లు అమ్మేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారు. అలా అమ్మి చాలా మంది పట్నానికెళ్లారు" అంది. ఇంతలోనే రాణి ఊపిరి బిగపట్టి సరుకుల సంచితో పరుగున వచ్చింది. అక్కడి నుండి లేచి ఆరు బయటికి నడిచాను. మసకమసకగా చీకటి పడుతోంది. అక్కడున్న నులకమంచంపై వాలాను. ఆకాశం వైపు చూశాను. చుట్టూ చుక్కలతో అందంగా నున్న చందమామ వెన్నెల చిలకరిస్తున్నాడు. చల్లగాలి జోలపాడినట్టు అనిపిస్తోంది. ఎన్నో ఏళ్ల తరువాత తియ్యటి అనుభూతిని ఆస్వాదిస్తూ తెలీకుండానే నిద్రలోకి జారుకున్నాను. పెద్దమ్మ చెయ్యి భుజం మీద పడిన తరువాతగాని మెలకువరాలేదు. రాణి, వాణిని చెరో పక్కన కూర్చోబెట్టుకొని భోజనానికి సిద్ధమయ్యాను. మా ముగ్గురికీ అన్నం, కూరవడ్డించి, చిన్నప్పటి పెద్దమ్మ ముందర కూర్చుంది. అన్నంలో చెయ్యి పెడదామంటే మనస్సంగీకరించలేదు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొని, పూటగడిస్తే చాలు అనే పరిస్థితులలో ఉన్న పెద్దమ్మకు నేను ఈ పూట బరువయ్యానని ఎందుకో నాకనిపించింది. అందుకేనేమో అన్నం కలపటానికి చేతులు సహకరించడంలేదు. పెద్దమ్మ ఏమనుకుంటుందోనని ఒక ముద్ద కలిపి నోటికందిద్దామనుకున్నా మనస్కరించలేదు. ఏంటి? నాలో ఈ భావన. ఎక్కువగా ఆలోచిస్తున్నానా? అనిపించింది. నేను తినకపోయేసరికి రాణి, వాణి కూడా కలపలేదు. నా వాలకం ఇందాకట్నుంచి గమనించిన పెద్దమ్మ.

"ఏంటా కలపటం" అని చొరవ చేసుకొని పెద్దమ్మ కలిపి ముద్ద నోట్లో పెట్టింది. ఆ వాత్సల్యాన్ని చూసి మనసు కరిగి కళ్ళల్లో సన్నటి నీటి తెరలు కమ్ముకున్నాయి.

"కారంగా ఉందా బాబూ." అంది నా కళ్ళలో నీళ్ళు చూసి.

"ఉహు!" తల అడ్డంగా ఊపాను. నోట్లో ముద్ద తింటుండగానే పొలమారింది.

"అమ్మా నాన్న తలచుకొని ఉంటారు" అంటూ తలమీద ఎడమ చేత్తో సున్నితంగా కొట్టి నోటికి నీళ్ళగ్లాసు అందించింది.

"వంట ఎలా ఉంది బాబూ?"

"బ్రహ్మాండంగా ఉందిపెద్దమ్మా."

అప్పటికీ ఇప్పటికీ పెద్దమ్మ ప్రేమలో, వంట రుచిలో రవ్వంత పాలు తగ్గలేదు. భోజనాలు ముగిసిన తరువాత మొదట పడుకున్న నులక మంచంపై పెద్దమ్మ పక్కవేయటంతో పడుకున్నాను. తెల్లవారింది. భానుడి లేలేత కిరణాలు నన్ను గుచ్చటంతో బద్ధకంగానే నిద్రలేచాను. స్నానాధికాలు ముగించుకొని తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాను. పెద్దమ్మ వెళతానన్న నా వైపు జాలిగా చూసింది. ఎంతో ఆర్ధ్రత, బాధ నిండి ఉన్నాయి ఆ కళ్లలో. జేబులోంచి వెయ్యిరూపాయలు తీసి ఇవ్వబోయాను.

"ఎందుకు?" అంది పెద్దమ్మ.

"వూరికే"

"అదే, వూరికే ఎందుకిస్తున్నావు?"

"అది... అ...ది"

"రాత్రి తిన్నదానికి ఖరీదు కడుతున్నావా బాబూ?" అంది కాస్త కోపంగా.

నాకు కొట్టకుండానే చెంప చెళ్లుమంది. ఏమి చెప్పాలో తోచక.

"ఏదైనా ఖర్చులకు పనికొస్తాయని..." అన్నాను మెల్లగా.

"బాబూ! మీ పెదనాన్న పోయిన తరువాత ఏ ఒక్కరినీ దేబిరించలేదు. ఉన్ననాడు తిన్నాం. లేనినాడు పస్తులున్నాం. ఇలా ఒకరిచ్చిన దానితో బతకలేదు. దేవుడిచ్చిన రెక్కలున్నాయి. అవి బాగున్నన్ని నాళ్లు ఎలాగో బతుకుతాం. వూరికే కాక ఏదైనా పని చెప్పు చేస్తాను. నేను చేసిన పనికి డబ్బులివ్వు బాబూ" అంది కాస్త ఆవేశంగా. పెద్ద మాటలకి సిగ్గుతో చితికిపోయాను. డబ్బులివ్వబోయి చాలా తప్పు చేశాను. నేను చేసిన పనికి పెద్దమ్మ మనసు ఎంత గాయపడిందో! ఛీ. నా మీద నాకే అసహ్యం వేసింది. పెద్దమ్మని మనిషిలా కాక ఒక హోదాలో చూడాలి. నేననుకున్న దాంట్లో పెద్దమ్మను ఓ సముచిత స్థానంలో చూడాలి. వాళ్లు చేసిన సహాయానికి ఇలా రుణం తీర్చుకోవాలి. వూరికే సహాయం చేస్తే పెద్దమ్మ ఒప్పుకోదు. మా పాత ఇల్లు కొని, బాగు చేయించి, పేద ప్రజలకు ఉచితంగా సేవలు చేసే ధర్మాసుపత్రిగా మార్చాలి. రాణి, వాణి చదువులు, బాగోగులు చూసుకొనే ఓ అన్నగా, పెద్దమ్మకు ఓ కొడుకుగా, పేద ప్రజలకు ఓ డాక్టర్‌గా తిరిగి ఈ ఊరు రావాలి. ఈ నా సంకల్పాన్ని ఆచరణలో పెట్టేందుకు అవసరమయ్యే డబ్బుతో రెండు మూడు రోజుల్లో తిరిగి రావాలి. పెద్దమ్మకి వెళ్లివస్తానని చెప్పి బస్టాప్ వైపు నడిచాను.

★

దంత సంరక్షణపై అమూల్య గ్రంథం

చక్కటి పలువరుస వుంటే ముత్యాల్లాంటి పళ్ళు అని, మొక్కజొన్నపొత్తులా పొందికగా వున్న పళ్లనే ప్రశంసలు వస్తాయి. ఇలాంటి పళ్ళు మనిషి అందాన్ని కూడా ఇనుమడింప జేస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ఒకప్పుడు దంతాల ఆరోగ్యానికి అంతగా ప్రాధాన్యతనిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు చాలా ఎక్కువ మందే దంతాల సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. చక్కటి ఆరోగ్యానికి దంతాల ప్రాధాన్యత ఏమిటో ఈ గ్రంథంలో డాక్టర్ కె.యల్.వి. ప్రసాద్‌గారు చక్కగా వివరించారు.

దంతాలు ఎలా వస్తాయి? దంతాలలో రకాలు ఎన్ని? మానవుని ఆరోగ్య పరిరక్షణలో దంతాల పాత్ర ఏమిటి? పళ్ళు తీయించుకుంటే కళ్ళు పోతాయా? జ్ఞాన దంతాలు నిజంగా జ్ఞానాన్నిస్తాయా వంటి అనేక అంశాలను ఈ గ్రంథంలో పొందుపరిచారు. అలాగే పుడుతూనే దంతాలతో పుట్టే బిడ్డలు అనర్థదాయకంగా భావించరాదని, అది కేవలం మూఢనమ్మకమేనని రచయిత చక్కగా తెలిపారు. పళ్లలో రకాలు, వాటి ప్రాధాన్యత, వివిధ కారణాల వల్ల దంతాలకు కలిగే జబ్బులను ఏవిధంగా తొలగించుకోవాలో కూడా డాక్టరుగారు విపులంగా తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో వున్న ఆధునిక చికిత్సలను గురించి కూడా సులభమైన భాషలో వివరించారు. ప్రతి అధ్యాయంలోనూ బొమ్మల ద్వారా విషయాన్ని వివరించడం చాలా బాగుంది.

దంతాలు - ఆరోగ్యం

రచన: డాక్టర్ కె.ఎల్.వి. ప్రసాద్, **వెల:** రూ. 50/-, **ప్రతులకు:** శ్రీమతి కె. అరుణ కుమారి, సంరక్ష పబ్లికేషన్స్, 24-7-322/5, సహృదయ మార్గ్, రామకృష్ణా కాలనీ, ఆర్ఇసి పోస్టు, హన్మకొండ - 506 004, విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు, హిగిన బాథమ్స్ అన్ని బ్రాంచీలు, బుక్‌బర్డ్ పబ్లిషర్స్, హన్మకొండ, కూరా బుచ్చయ్య అండ్ సన్స్, జనగాం.

కాస్త చదవగలిగిన వారందరూ హాయిగా చదువుకోగలిగే రీతిలో, సులభమైన శైలిలో ఆరోగ్య గ్రంథాన్ని రచించడం కొంత కష్టమనే చెప్పాలి. అయితే ఈ గ్రంథ రచయిత ఆ విషయంలో విజయవంతమయ్యారనే చెప్పాలి. ఇది ప్రతి ఒక్కరూ చదవదగిన మంచి ఉపయోగకరమైన పుస్తకం. గృహ గ్రంథాలయంలో తప్పక ఉంచుకోదగిన పుస్తకమిది.

- ఎస్సెస్

వ్యంగ్య కథల మేటి తోలేటి

వ్యంగ్యాన్ని ప్రధాన ఆయుధంగా చేసుకొని కథలు రాసే అతికొద్దిమంది కథకులలో తోలేటి జగన్మోహనరావుగారు ప్రముఖులు. ప్రేమను గెలుచుకోవడంలోని "ఫౌల్" గేమ్‌ను, వారపత్రికల్లో సీరియల్‌గా వచ్చిన పాపులర్ నవలల ప్రభావాన్ని వ్యంగ్యంగా విమర్శించడంలోనే కాదు, స్టాక్ మార్కెట్, గ్లోబలైజేషన్ ప్రభావాన్ని కూడా అత్యంత ప్రతిభావంతంగా చిత్రీకరించడంలో రచయిత చూపిన నేర్పు అద్భుతం. హర్షద్ మెహతా పుణ్యమా అని దేశ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్ల పట్ల పెరిగిన మోజును, ఈజీమనీ సంపాదించటం కోసం వేలం వెర్రిగా స్టాక్ మార్కెట్ చుట్టూ మూగిన జనాల వ్యామోహాన్ని చిత్రీకరించిన కథ "లక్ష్మీ కటాక్షం". గ్లోబలైజేషన్ వల్ల సంక్రమించే దుష్పరిణామాలను, ప్రభుత్వ అలసత్వాన్ని వ్యగ్యంగా విమర్శించిన కథ "విజ్ఞప్తి" కాగా, దేశీయ పరిశ్రమలు కొల్లగొట్టి బహుళజాతి సంస్థలు విస్తరించే విధానాన్ని అద్భుతంగా వివరించిన కథ "కప్పదాలు". రాజకీయాలకు సంబంధించి పార్టీ ఫిరాయింపులు - అధికారం కోసం పార్టీలు ఫిరాయించడంలో అనుకూల పరిస్థితిని గుర్తించక ఎప్పుడూ అపోజిషన్‌లో మిగిలిపోయే రాజకీయవాది "బహుఛత్రాధిపతి"లో కనిపించగా, రాజకీయాలలో స్నేహాలు - బంధుత్వాలు చివరకు కుటుంబ ప్రేమలు కూడా ఉండవని నిరూపిస్తూ అవకాశవాద రాజకీయాలను చిత్రీకరించిన కథ "నారాయణ... నారాయణ" ఈ రెండు కథలు రాజకీయాలలోని అవ్యవస్థను, అవకాశవాద ధోరణులను ఎండగడతాయి. ఇలా ఏ అంశాన్ని తీసుకున్నా తనదైన శైలిలో వ్యంగ్యాన్ని మేళవించడంలో రచయిత చూపిన ప్రతిభ ప్రశంసనీయం. ఇవన్నీ ఒక ఎత్తు. ఫెమినిజంపై వచ్చిన అతి చక్కని పేరడీ కథ "గంగా గౌరీ సంవాదం" మరొక ఎత్తు. ఇంత మంచి హాస్య, వ్యంగ్య కథలు రాసిన రచయిత, హాస్య రచయిత రెండోశ్రేణి రచయితగానే మిగిలిపోవాల్సి వస్తుందని భావించడం విచారకరం. మామూలు కథలో రాయడం కంటే హాస్య, వ్యంగ్య కథలను రాయడమే కష్టం. అందుకే మనకు ఈ రకమైన రచయితల కొరత ఎప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది. ఇవే కాకుండా సమకాలీన సంఘటనలకు అద్దం పట్టిన "గోడ, నివాళి, వర్ణక్రమాలు" కథలు కానీ, "కల్కి అన్వేషి అంతం" లాంటి సీరియస్ కథలు రాయడంలో కాని రచయిత చూపిన సమాన ప్రతిభను విస్మరించడం కష్టం. హాస్య వ్యంగ్యాలలోనే కాదు, కరుణ, తాత్త్వికత నేపథ్యంగా రూపొందిన కథలను మలచడంలో కూడా రచయితలోని పరిపక్వత, పరిశీలనా దృష్టి పాఠకులను అబ్బురపరుస్తుంది.

- కె.పి. అశోక్‌కుమార్

లక్ష్మీ కటాక్షం

తోలేటి జగన్మోహనరావు కథలు

వెల : రు. 100/-; **పేజీలు :** 185

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, హైదరాబాద్

స్వీకారం

రాష్ట్రంలో విస్తరిస్తున్న కరువును కవితా వస్తువుగా తీసుకొని కవి సుదీర్ఘమైన కవితను ప్రచురించారు. ముఖ్యంగా ఈ దీర్ఘకవిత నిండా తెలంగాణాలో విస్తరిస్తున్న కరువును గురించి ఎంతో బాధతో, ఆవేదనతో ఈ కవితను రచించారు.

కాటు

రచన : జూలూరు గౌరీశంకర్, **వెల :** రూ. 10/-

ప్రతులకు : జూలూరు గౌరీశంకర్, జర్నలిస్ట్, నయానగర్, కోదాడ, నల్గొండ జిల్లా



గోసంరక్షణ ఆహ్వానించ దగ్గదే అయినా అది శాస్త్రీయ పద్ధతిలో, దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా జరగాలి తప్ప పరమత ద్వేషంతోనో, మూఢనమ్మకాలతోనో కాదు. అయితే ఒక్క ఆవును మాత్రమే ఎందుకు మిగతా జంతువులను ఎందుకు రక్షించకూడదు అంటారు డి.ఎన్.ఝా ఈ పుస్తకంలో.

ప్రాచీన భారతంలో ఆహారపు అలవాట్లు

రచన : డి.ఎన్. ఝా; **అనువాదం :** రవి;

వెల : రూ. 4/-; **ప్రతులకు :** ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు, హైదరాబాద్, బుక్‌ట్రస్ట్, ప్లాట్ నెం.45, బాలాజీనగర్, గుడిమల్లాపూర్, హైదరాబాద్.

ఆంధ్రప్రభలో చాలా కాలం పని చేసిన నామాల విశ్వేశ్వర రావు ఒకేసారి జర్నలిజంలోని వివిధ అంశాల మీద ఆరు పుస్తకాలను రాసి ప్రచురించారు. ఈ ప్రయత్నం ఆహ్వానించదగ్గదే. ఆ ఆరు పుస్తకాలలో ఒకటి ఈ 'రిపోర్టింగ్'.

రిపోర్టింగ్

రచన : నామాల విశ్వేశ్వరరావు; **వెల :** 60/-;

ప్రతులకు : దిశ, నవోదయ, నవయుగ, ప్రజాశక్తి; విశాలాంధ్ర బుక్‌హౌస్‌ల అన్ని బ్రాంచీలు